ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 171 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ సోమవారం 23- 9 - 2024 వెల - 2
Digital Edition



GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



# లడ్డూ వివాదంపై టీటీడీ కీలక నిర్ణయం..
# నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్!

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న వేళ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలకు నందిని ఆవు నెయ్యి పంపించే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అధికారులు ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ఎలక్ట్రిక్ లాకింగ్ సిస్టమ్ వల్ల దారిలో ఎవరూ ట్యాంకర్‌ను తెరవలేరని, టీటీడీ అధికారులు ఓటీపీ ఎంటర్ చేస్తేనే లాక్ తెరుచుకుంటుందని వెల్లడించారు. అయితే నెల రోజుల క్రితమే టీటీడీకి నెయ్యి సరఫరాను పునరుద్ధరించామని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ పేర్కొంది. 2లో

**తిరుమల లడ్డూ వివాదం వేళ నందిని ఆవు నెయ్యి పంపించే కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీటీడీ అధికారులు ఓటీపీ ఎంటర్ చేస్తేనే లాక్ తెరుచుకుంటుందని చెప్పారు.**

## రాయలసీమ రైతాంగ ద్రోహి జగన్.



- వైసీపీ ప్రభుత్వంలో సీమ రైతాంగానికి తీరని అన్యాయం.
- వైసీపీ ఐదేళ్ల పాలనలో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యం.
- రైతు సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం.
- ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం.
- మంత్రి నిమ్మల రామానాయుడు.
- మిడుతూరు , మండ్లెం ఎత్తిపోతల పథకాలు నిర్మించాలి.
- నియోజకవర్గ రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలి.
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

**నందికొట్కూరు, సెప్టెంబర్22, (రిపబ్లిక్ న్యూస్) :** గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం జిల్లా రైతాంగానికి శాపంగా మారింది. అప్పట్లో జగన్ తీసుకున్న అడ్డగోలు నిర్ణయాల వల్ల రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు గ్రహణం పట్టుకుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. ఆదివారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు మండలం మల్యాల వద్ద నిర్మించిన హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్నీ సందర్శించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య , జలవనరుల శాఖ అదికారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం అమలు తీరును మ్యాప్ ద్వారా అధికారులు మంత్రికి వివరించారు. పంపు మోటర్లను వాటి పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య తో కలిసి మంత్రి రామానాయుడు గంగమ్మకు జలహారతి ఇచ్చారు.

2లో



2లో

# దాహం..దాహం!

- పురుషోత్తపురంలో ట్యాంకర్ వద్ద మహిళల పాట్లు
- ఇచ్ఛాపురం మునిసిపాలిటీలో తాగునీటి ఎద్దడి
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న పుర ప్రజలు

ఇచ్ఛాపురం మునిసిపాలిటీలో ఎక్కడ చూసినా తాగునీటి ఇబ్బందులే. దశాబ్దాలుగా ఇవే వెతలు కొనసాగుతున్నా ప్రభుత్వాలు సరైన పరిష్కార మార్గం చూపడం లేదు. జిల్లాలో శ్రీకాకుళం తరువాత ఇచ్ఛాపురం మూడు దశాబ్దాల కిందట మునిసిపాలిటీగా అవతరించింది. ఇక్కడ 23 వార్డులు ఉండగా.. మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటికి కటకటలాడుతున్నారు. మునిసిపాలిటీలో 15ఏళ్ల కిందట తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేశారు. అప్పట్లో 28 వేల మంది జనాభాకు తగ్గట్టుగా వీటిని వేశారు. కానీ ఇప్పుడు పట్టణంతో పాటు జనాభా పెరిగింది. కానీ జనాల అవసరాలకు తగ్గట్టుగా తాగునీటి సరఫరా లేకుండా పోయింది. 2011 జనాభా లెక్కల ప్రకారం 36వేల మంది జనాభా అని చెబుతున్నా.. ఆ సంఖ్య 50 వేలకుపైగా పెరిగినట్టు తెలుస్తోంది. అందుకు తగ్గట్టు నీటి సరఫరా లేక ఇక్కట్లు తప్పడం లేదు.



**పార్టీకి కార్యకర్తలే బలం... వారి త్యాగాలను మర్చిపోలేం**

**అమరావతి:** మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జ్‌లు, గ్రామస్థాయి పార్టీ నేతలతో ఏపీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (ఆదివారం) మంగళగిరిలోని పార్టీ కార్యలయంలో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీకి కార్యకర్తలే బలం...వారి త్యాగాలను మర్చిపోలేమని అన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు అంటున్నారని చెప్పారు. ప్రతి ఇంటికెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని సూచించారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగించి ప్రజల మనోభావాలు దెబ్బతీసిందని... దోషులను వదిలిపెట్టమని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ తప్పులు సరిదిద్దుతూ....వ్యవస్థలను చక్కదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు.

## జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు



2లో

## పూజలు చేసి ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కళ్యాణ్..



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో స్వామివారికి పూజలు నిర్వహించి ప్రాయశ్చిత్త దీక్ష తీసుకున్నారు.

## శ్రీవారి లడ్డూలో రూ. 500 కోట్ల స్కాం.. టికెట్లు అమ్ముకున్న మంత్రులు!



2లో

## కేంద్ర హోం సెక్రెటరీ తో ఎంపీ బైరెడ్డి శబరి భేటీ.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్. ::** కేంద్ర హోం శాఖ సెక్రటరీ గోవిందుమోహన్ ను ఢిల్లీ లో ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల శేషవస్రం, స్వామి, అమ్మవార్ల ఫోటో, అభిషేకం లడ్డు అందించారు. శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల ప్రసాదం అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కేంద్ర హోం శాఖ సెక్రటరీ గోవింద్ మోహన్ అభినందించారు. కేంద్ర హోం శాఖలో ఆంధ్రప్రదేశ్ కు సంబందించిన పెండింగ్ దస్రాలు క్లియర్ చేసేందుకు సహకరించగలరని కేంద్ర హోం సెక్రటరీ ని ఎంపీ బైరెడ్డి శబరి కోరారు.




## లడ్డూ వివాదంపై టీటీడీ కీలక నిర్ణయం.. నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్!

ఇదిలా ఉంటే.. తిరుపతి లడ్డూ అమ్మకాల్లో రూ. 500 కోట్ల స్కాం జరిగిందని జనసేనపార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్ఛార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. వైసీపీ నేతలు తిరుమల పవిత్రతను మంటగలిపారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు లడ్డూ వ్యవహారం బయటకు వచ్చి ఉంటే జగన్ ఘోరంగా ఓడిపోయేవాడని అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన కిరణ్ రాయల్.. లడ్డూను కించపరిచే విధంగా ఎవరైనా మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు. జగన్, వై.వి.సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు తప్పు చేయకుండా ఉంటే తిరుమలకు రావాలంటూ సవాల్ విసిరారు.

రేపు తిరుమలలో జరుగనున్న యాగంలో జగన్ బృందం పాల్గొనాలి. వై.వి.సుబ్బారెడ్డి, జగన్, ధర్మారెడ్డిలు తిరుమలకు వచ్చి తలనీలాలు సమర్పించాలి. వైసీపీ హయాంలో వందల కోట్ల స్కాం జరిగింది. లడ్డూ వ్యవహారంలో అరెస్టులు జరిగేంత వరకు వెనక్కి తగ్గేది లేదు. సినీనటుడు ప్రకాష్ రాజ్ నాస్తికుడు. లడ్డూ గురించి మరోసారి ప్రకాష్ రాజ్ మాట్లాడితే నాలుక కోస్తాం. రోజా, పెద్దిరెడ్డి టిక్కెట్ల బాగోతం బయటపడింది. మంత్రి హోదాలో రోజుకు వెయ్యి టిక్కెట్లను అమ్ముకున్నారు. రోజా, పెద్దిరెడ్డిలు జైలుకెళ్లడం ఖాయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో సబ్ రిజిస్టర్లకు స్థాన చలనం




**నంద్యాల సెప్టెంబర్ 22( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల సబ్ రిజిస్టర్ 1గా ఆళ్లగడ్డలో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న అబ్దుల్ సత్తారు నియమించినట్లు సమాచారం .నంద్యాలలో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టర్ సునంద విజయవాడ ఐజి కార్యాలయానికి బదిలీ అయినట్లు తెలుస్తోంది. బండి ఆత్మకూరులో విధులు నిర్వహిస్తున్న నరేంద్ర రాజు పాణ్యం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి, ఆత్మకూరులో విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ బండి ఆత్మకూరుకు, నంద్యాలలో సబ్ రిజిస్టర్ టూ గా విధులు నిర్వహిస్తున్న వనిత లక్ష్మి బేతంచెర్లకు, కడప జిల్లా నుండి బదిలీ అయిన చైతన్య రాయల్ ఆళ్లగడ్డకు, బేతంచెర్ల లో విధులు నిర్వహిస్తున్న కరీం ఆత్మకూరుకు, కర్నూల్ లో విధులు నిర్వహిస్తున్న ఫైరోజ్ ఓర్వకల్లుకు, ఉరవకొండలో విధులు నిర్వహిస్తున్న పి శ్రీనివాసులు ఎమ్మిగనూరుకు, గూడూరులో విధులు నిర్వహిస్తున్న శివకుమార్ కోవెలకుంట్లకు, పాణ్యం లో విధులు నిర్వహిస్తున్న తేజోవతి కోడుమూరు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీ అయినట్లు సమాచారం. సిరివెలలో విధులు నిర్వహిస్తున్న బాలసుబ్రమణ్యం కు ఎటువంటి స్థానచలనం లేదు.

## జనసేనలో చేరికకు ముహూర్తం ఖరారు

అంటే.. 26వ తేదీన చేరనున్నట్లు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తనపై మొదటి నుంచి మంచి అభిప్రాయం ఉందన్నారు. గతంలో రెండు మూడు మీటింగ్స్‌లో వైసీపీలో బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి మంచి వ్యక్తులు ఉన్నారంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారని ఈ సందర్భంగా బాలినేని గుర్తు చేశారు.

ఆదివారం ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జనసేన పార్టీ అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా తాను పని చేస్తానని స్పష్టం చేశారు. వైసీపీలో ఉన్న ఇబ్బందుల వల్లే తాను పార్టీ మారాల్సి వచ్చిందని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.

టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలపై పక్షం రోజుల క్రితమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లేఖ రాశానన్నారు. తనపై విచారణ జరిపితే అందుకు తనకు ఏ మాత్రం అభ్యంతరం లేదని తెలిపారు. టీడీపీ నేత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేసిన వ్యాఖ్యలపై బాలినేని ఈ సందర్భంగా స్పందించారు.

అవి మంచి పద్దతి కాదన్నారు. ప్రశ్నించే పార్టీ.. జనసేన అని పవన్ కళ్యాణ్ చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఏమైనా తప్పులు జరిగితే తాను సైతం ప్రశ్నిస్తానని ఆయన పేర్కొన్నారు. లోకల్‌గా ఉన్న వ్యక్తిని ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకున్నారని.. ఈ నేపథ్యంలో దామచర్ల జనార్దన్ ఆయన పని ఆయన చేసుకుంటారని చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే జనార్దన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని జనసేన పార్టీ నేతలకు తాను సూచించబోనని స్పష్టం చేశారు.

అయితే ఒంగోలులో ఫ్లెక్సీలు ఎవరు కట్టారో తనకు తెలియదన్నారు. టిడిపి ఎమ్మెల్యే జనార్దన్ ఫోటోలు ఉన్నాయని ఫ్లెక్సీలు తొలగించారని చెప్పారు. ఎమ్మెల్యే జనార్దన్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టుకోవాలని తన వాళ్లకు చెబుతానని బాలినేని శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు కూటమికి పట్టం కట్టారు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఇక వైసీపీకి కేవలం 11 సీట్లకు పరిమితమైంది. ప్రతిపక్ష హోదా సైతం దక్కించుకోలేదు. అదీకాక పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలి వల్లే పార్టీ ఓటమికి కారణమని పార్టీలోని కీలక నేతలు భావిస్తున్నారు. ఆ క్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి,సామినేని ఉదయభాను, కిలారు రోశయ్యలు పార్టీకి రాజీనామా చేశారు. దీంతో గురువారం జనసేనలో చేరుతున్నట్లు బాలినేని ప్రకటించారు. ఇక సామినేని, కిలారు రోశయ్య సైతం గురువారం జనసేన పార్టీలో చేరనున్నారనే ప్రచారం సాగుతుంది.

## శ్రీవారి లడ్డూలో రూ. 500 కోట్ల స్కాం.. టికెట్లు అమ్ముకున్న మంత్రులు!

తిరుపతి లడ్డూ వివాదం వేళ మరో సంచలన విషయం బటయకొచ్చింది. లడ్డూ అమ్మకాల్లో రూ. 500 కోట్ల స్కాం జరిగిందని జనసేనపార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జ్ కిరణ్ రాయల్ ఆరోపించారు. వైసీపీ నేతలు తిరుమల పవిత్రతను మంటగలిపారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు లడ్డూ వ్యవహారం బయటకు వచ్చి ఉంటే జగన్ ఘోరంగా ఓడిపోయేవాడని అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన కిరణ్ రాయల్.. లడ్డూను కించపరిచే విధంగా ఎవరైనా మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు. జగన్, వై.వి.సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిలు తప్పు చేయకుండా ఉంటే తిరుమలకు రావాలంటూ సవాల్ విసిరారు.



## దాహం.. దాహం!

**– చాలని నీరు..**

పట్టణ జనాభాకు రోజుకు సగటున 5.10 మిలియన్ లీటర్ల నీరు అవసరం. ప్రస్తుతం అందులో సగం నీరు మాత్రమే సరఫరా చేస్తున్నారు. 1,2,3 వార్డులకు (ఏఎస్‌పేట, పురుషోత్తపురం) ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. పలు ప్రాంతాల్లో భూ మట్టానికి మూడు నుంచి ఐదు అడుగుల గోతులో ఉన్న కొళాయి నుంచి నీటిని పట్టుకుంటున్నారు. ప్రస్తుతం పట్టణంలో 15బోర్లు పనిచేయడం లేదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. కానీ అంతకుమించి బోర్లు మూలకు చేరాయని తెలుస్తోంది. రత్తకన్న పరిధిలో చాలా వీధులకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా అవుతోందని స్థానికులు చెబుతున్నారు.

**– మూలకు చేరిన ప్రాజెక్టులు**

ఉద్దానం ప్రాజెక్టులో భాగంగా బాహుదా నదిలో ఊటబావులు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నారు. క్లోరినేషన్ చేపట్టిన తరువాత రాజావారితోటలో రిజర్వాయర్ ద్వారా పట్టణ అవసరాల కోసం 8 లక్షల లీటర్ల నీటిని ప్రతిరోజూ విడిచి పెడుతున్నారు. ఈ నీరు ప్రజల అవసరాలకు ఏ మూలకు సరిపోవడం లేదు. రూ.54.48కోట్ల కేంద్ర నిధులతో పైలెట్ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉంది. అది పూర్తయితే కానీ.. పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం లేదు. 1,2,3 వార్డుల పరిధిలోని పురుషోత్తపురం, ఏఎస్‌పేటకు ఏర్పాటు చేసిన పైపులైన్లు లీకులయ్యాయి. ట్రయల్ రన్ వేసి వదిలేశారు. ట్యాంకర్ల ద్వారా నీటిని అరకొరగా సరఫరా చేసి చేతులు దులుపుకొంటున్నారు. పురుషోత్తపురం పుష్పగిరి కొండపై 5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం ఉన్న ట్యాంకర్‌ను నిర్మించి వృథాగా వదిలేశారు. ప్రస్తుతం ట్యాంకర్ శి?థిలావస్థకు చేరుకుంది. ఉద్దానం సమగ్ర మంచినీటి పథకంలో ఇచ్ఛాపురం మునిసిపాలిటీకి చోటిచ్చారు. కానీ.. ఇంతవరకూ నీటిని అందించలేదు. దీంతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. వైసీపీ ఐదేళ్ల కాలంలో పట్టించుకోలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపైనే మునిసిపాలిటీ ప్రజలు ఆశలు పెట్టుకున్నారు.

**దశాబ్దాలుగా ఇదే పరిస్థితి...**

పేరుకే మునిసిపాలిటీ. కానీ చిన్నపాటి గ్రామం కంటే తక్కువే. తాగునీటి సమస్య దశాబ్దాలుగా ఉంది. ఎన్నో ఏళ్ల కిందట పైపులైన్లు, కుళాయిలు పాడయ్యాయి. ఎప్పుడు నీటి సరఫరా ఉంటుందో? ఎప్పుడు ఉండదో తెలియని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిపెట్టాలి. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలి.

**– దుర్యోధనరెడ్డి, ఇచ్ఛాపురం**

**కనీస సౌకర్యాలు లేవు**

జిల్లా కేంద్రం తరువాత ఏర్పడిన మునిసిపాలిటీ ఇది. కానీ ఆ స్థాయిలో మాత్రం మౌలిక వసతులు లేవు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడంలో ప్రభుత్వాలు విఫలయమయ్యాయి. ఇప్పటికైనా పాలకులు దృష్టి సారించాలి.

– బొండాడ మహేష్, ఏఎస్‌పేట, ఇచ్ఛాపురం

**ఇబ్బంది లేకుండా..**

మునిసిపాలిటీలో తాగునీటి ఎద్దడి నిజమే. ప్రజలకు ఇబ్బందులు లేకుండా.. ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. త్వరలో ఉద్దానం సమగ్ర మంచినీటి పథకంతోపాటు కేంద్ర నిధులతో చేపడుతున్న ప్రాజెక్టు అందుబాటులోకి రానుంది. అంతవరకూ ఇబ్బందులు తప్పవు.


## రాయలసీమ రైతాంగ ద్రోహి జగన్.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ రాయలసీమలో 700కి.మీ పొడవైన ఎత్తిపోతల పథకం హంద్రీనీవా పథకం. రాయలసీమ నాలుగు జిల్లాలోని రైతాంగానికి సాగు తాగునీరు అందించడమే పథకం ఉద్దేశ్యం.ఉమ్మడి కర్నూలు జిల్లా మల్యాల నుంచి అనంతపురం జిల్లాలోని కుప్పం వరకు 3850 క్యూసెక్కుల సామర్థ్యం తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది 60టీఎంసీల నీటిని హంద్రీనీవా ద్వారా రైతాంగానికి అందించేలా రూపొందించడం జరిగిందని తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 30టీఎంసీల నీటిని కూడా తీసుకెళ్ళే పరిస్థితి కూడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. హంద్రీనీవా ద్వారా పూర్తి స్థాయిలో రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిందని దుయ్యబట్టారు. గతంలో 2014నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఇరిగేషన్ కొరకు బడ్జెట్లో రూ, 7లక్షల కోట్లు కేటాయించి రూ, 72 వేల కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు రూ, 12లక్షల కోట్లు కేటాయించి కేవలం రూ,49వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి చరిత్ర వైసీపీ దన్నారు.ఇందులో కూడా వైసీపీ ప్రభుత్వం రూ, 31వేల కోట్లు ఖర్చు చేసినట్లుగా లెక్కలు చూపి అందులోనూ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

సాగునీటి ప్రాజెక్టుల కోసం తెలుగుదేశం ప్రభుత్వం 9.6శాతం నిధులు కేటాయిస్తే అదే వైసీపీ పాలనలో కేవలం 2.5 శాతం కేటాయించిందని తెలిపారు. రాయలసీమ ప్రాజెక్టులకు తెలుగుదేశం ప్రభుత్వం దాదాపు రూ,12వేల కోట్లు కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ లో కేవలం 2011కోట్లు కేటాయించిన చేతులు దులుపుకొన్నారని అన్నారు. 2014,2019లో హంద్రీనీవా కు తెలుగుదేశం ప్రభుత్వం రూ, 4182 కోట్లు ఖర్చు పెట్టితే అదే వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ళ లో కేవలం రూ, 515 కోట్లు ఖర్చు చేసినట్లుగా తెలిపారు.

దీని బట్టి చూస్తే సీమ రైతులపైన జగన్మోహన్ రెడ్డికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. సీమ రైతులకు కన్నీళు ళ మిగిల్చిన ద్రోహి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాయలసీమ కు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా గ్రీసు పెట్టిన పాపాన పోలేదు.వైసీపీ ఐదేళ్లలో పాలనలో సాగునీటి కాలువలలో తట్ట మట్టి కూడా తీయలేదని ఎద్దేవాచేశారు. మరమ్మతులు చేపట్టలేదు. అన్నమయ్య లాంటి ప్రాజెక్టు కొట్టుకుపోయి ఎనిమిది గ్రామాలు నీటిలో కొట్టుకుపోతే .52మంది చనిపోతే వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి బాధితులను వారిని అదుకున్న పాపాన పోలేదు. కనీసం వారిని పరామర్శించేందుకు కూడా పోలేదన్నారు. బాధితులకు సహాయం చేయడానికి జగన్ కు మనసు రాలేదంటే ఆయనలాంటి దుర్మార్గుడు మరొకరు ఉండరన్నారు. విజయవాడలో వరదలు వస్తే సీఎం చంద్రబాబు నాయుడు రాత్రి పగలు ఎంతో శ్రమించి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా సహాయ చర్యలు చేపట్టారన్నారు.బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయ సహకారాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు.టీడీపీ ప్రజా ప్రభుత్వానికి వైసీపీ రాక్షస పాలనకు గల తేడా ఏమిటని ప్రజలు ఆలోచించాలని అన్నారు. హంద్రీనీవా ఎత్తిపోతల పథకం విద్యుత్ బకాయిలు కూడా చెల్లించలేని దౌర్భాగ్యపు ప్రభుత్వం వైసీపీది అని అన్నారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం నెలలో రెండు సార్లు సీమలో పర్యటిస్తామన్నారు.చెరువులు, ఎత్తిపోతల పథకాలపై సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు రైతాంగం కేసి కాలువ నీటి పై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారన్నారు. నందికొట్కూరు నియోజకవర్గ



పరిధిలో హంద్రీనీవా, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులు ఉన్నప్పటి మా రైతాంగానికి సాగునీరు అందడం లేదు. నియోజకవర్గంలో మిడుతూరు ,మండ్లెం ఎత్తిపోతల పథకాలు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. అలాగే అలగనూరు రిజర్వాయర్ మరమ్మతులు చేపట్టాలని కోరారు. బ్రాహ్మణకొట్కూరు వద్ద హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులపై విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, జలవనరుల శాఖ సిఈ నాగరాజు, ఎస్ ఈ రాంగోపాల్, ఈ ఈ సురేష్ రెడ్డి, డీఈఈ చిన్నయ్య, ఏఈ మహేందర్ రెడ్డి, ఆర్డీవో మిరియాల దాసు, ఆత్మకూరు డిఎస్పీ రామంజి నాయక్, తహశీల్దార్ శ్రీనివాసులు, సీఐ లు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, టీడీపీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



## ష్.. గప్‌చుప్

### వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు గ్రంధి, చెరుకువాడ వ్యూహాత్మక మౌనం
### పార్టీ అధినేత వైఎస్ జగన్ సమావేశానికి గైర్హాజరు
### పార్టీని వీడనున్నారంటూ ప్రచారం
### మేకా శేషుబాబు సస్పెన్షన్‌తో ఒక వర్గం దూరం

భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎన్నికల తర్వాత పార్టీతో అంటీముట్టనట్టు ఉంటున్నారు. ఎన్నికల రోజునే భవిష్యత్తును అంచనా వేసుకున్నారు. కష్టపడ్డాం. ఫలితం ఎలా ఉంటుందో చెప్పలేమంటూ చెప్పేశారు. ఫలితాలు వెలువడినంత వరకు కేడర్‌కు అందుబాటులో లేరు. అనుకున్నట్టే భీమవరంలో దారుణ ఓటమిని చవిచూశారు. అప్పటి నుంచి గ్రంధి ముభావంగా ఉంటున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి దూరంగా ఉన్నారు. భీమవరంలో జగన్ పార్టీలో సమాంతర వ్యవస్థను నడుపుతున్నారన్న భావ న గ్రంధిలో బలంగా నాటుకుంది. గడచిన ఎన్నికల్లో ఒక వర్గం నుంచి తనకు సహకారం అందలేదంటూ గట్టిగా నమ్ముతున్నారు. ప్రధానంగా మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజుకు ప్రాధాన్యం ఉంటుందంటూ గ్రంధి వర్గం విశ్వసిస్తోంది. నిజానికి వైసీపీ ప్రభుత్వం లో మంత్రి పదవి ఆశించి గ్రంధి భంగపడ్డారు. 2019 ఎన్నికల్లో జనసేనాని పవన్ కల్యాణ్‌ను ఓడించిన తనకు ప్రభుత్వంలో సముచిత స్థానం ఉంటుందని ఆశించారు. ఆయనపై రాజకీయంగా తారస్థాయిలో విమర్శలు చేశారు. అయినా జగన్ చివరి నిమిషంలో విప్‌ను ఇస్తూ సరిపెట్టింది. ఇవన్నీ ఇప్పుడు గ్రంధి నెమరవేసుకున్నట్టు కనిపిస్తోంది.

**అంజిబాబు ఫార్ములా బెటరా ?**

కొన్నాళ్లపాటు మౌనంగా ఉండడమే బెటర్ అన్న భావనలో గ్రంధి ఉన్నట్టు ఆయన ముఖ్య అనుచరులు చెపుతున్నారు. గతంలో అంజిబాబు ఐదేళ్లపాటు ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అభిమానులు, కార్యకర్తలు తన వద్దకు వస్తే పనిచేసి పెడుతుండేవారు. చివరి నిమిషంలో కూటమి అంజిబాబుకు టిక్కెట్ ఇచ్చింది. ఐదేళ్లపాటు ఎక్కడా వివాదాలు జోలికి పోలేదు. అదే ఫార్ములాను ఇప్పుడు గ్రంధి అనుసరి స్తారన్న వాదన వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజల నాడి, పార్టీల ప్రాబల్యానికి అనుగుణంగా ముందడుగు వేయవచ్చన్న రీతిలో ఉన్నారు. టీడీపీలో చేరే అవకాశం ఉందంటూ నియోజకవర్గంలో చర్చ నడుస్తోంది. జిల్లాలో ఓ ఎమ్మెల్యే ఇందుకు సహకరిస్తున్నట్టు తెలుస్తోంది. హైదరాబాద్‌లో టీడీపీ ముఖ్య నాయకత్వంతో గ్రంధి సమావేశమైనట్టు సమాచారం. ఏం జరుగుతుందో చూడాలి.

**చెరుకువాడ ఎటు వైపు ?**

పార్టీ అధినేత జగన్ నిర్వహించిన సమావేశానికి ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ రంగనాథరాజు వెళ్లకపో వడం వెనుక రాజకీయ కారణాలున్నాయి. పార్టీ ఆవిర్భావం దినోత్సవం తర్వాత దూరంగా ఉంటున్నారు. కార్యకర్తలకు తప్ప తన అనుచరులకు మాత్రమే ఆయన అందుబాటులో ఉంటున్నారు. వ్యాపారపరంగా తన దృష్టి కేంద్రీకరించారు. వ్యాపారంలో ఆరితేరిన రైస్ మిల్లింగ్‌పై మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు 2029లో నిర్వహిస్తారు. అప్పటికి నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరుగుతుంది. అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరుగుతుంది. అప్పుడు ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం ఉంటుంది. అవసరమైతే రాజకీయ వారసునిగా తనయుడిని రంగం లో దింపేందుకు అవకాశాలు వున్నాయి. తాను ప్రాతిని ధ్యం వహించిన ఆచంటకంటే ఇతర నియోజవర్గాల్లో అతనికి కాస్త పట్టు ఉంది. ఏదో ఒక మండలంలో రంగరాజుకు అనుచర వర్గం ఉంది. ఇది రానున్న ఎన్ని కల్లో కలిసి వస్తుందంటూ ఆయన అనుచరులు బలం గా నమ్ముతున్నారు. రాజకీయ వ్యూహంలో భాగంగానే జగన్ నిర్వహించిన సమావేశానికి రంగరాజు దూరంగా ఉన్నారన్న వాదన వినిపిస్తోంది. ఇద్దరు మాజీలు గైర్హా జరు కావడమే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**పాలకొల్లులో కలకలం**

పాలకొల్లుకు చెందిన జడ్పీ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తనను ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పాలం టూ అనుచర వర్గం ధర్నా చేసింది. పాలకొల్లులో వైసీపీ ఓటమికి శేషుబాబు ఒక కారణమంటూ అధిష్ఠానం చెబుతోంది. వాస్తవానికి అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ ఇదే తరహా ఓటమిని చవిచూసినా శేషుబాబును సస్పెండ్ చేయడంతో ఒక వర్గం వైసీపీకి దూరమైంది. తాడేపల్లిగూడెంలో మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ నాయకత్వాన్ని కార్యకర్తలు విశ్వసించడం లేదు. తణుకు లోనూ అదే దుస్థితి. పార్టీ జెండా మోసేవారు కరువ య్యారు. ఉండి విషయానికొస్తే వైసీపీ కార్యకర్తలు కూటమి నేతలతో టచ్‌లో ఉంటున్నారు. ఇలా అన్ని నియోకవర్గాల్లోనూ వైసీపీ పరిస్థితి దయనీయంగా మారింది.



### పీఎస్‌లో వైఎస్ జగన్‌పై ఫిర్యాదు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినియోగించినట్లు నిర్ధారణ కావడంతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హైకోర్టు న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ వెల్లడించారు. గత టీటీడీ పాలక మండలి చైర్మన్ తోపాటు సభ్యులపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ మాట్లాడుతూ.. ఆ దేవదేవుడి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినిగియోగించినట్లు నివేదికలు స్పష్టం చేయ డంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు తెలిపారు.ఇది ఒక విధంగా హిందువుల మనోభావాల మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇది గత ప్రభుత్వ కుట్రలో ఒక భాగమన్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదంగా అందించే లడ్డూ దైవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. పవిత్రతోపాటు నాణ్యతలో తిరుమల లడ్డూ ప్రపంచ ప్రసిద్ధి పొందిందని కరుణ్ సాగర్ గుర్తు చేశారు. తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని తాను అత్యంత గౌరవిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి శతాబ్దాల ఘన చరిత్ర ఉందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం లేకుండా స్వామి వారి దర్శనం అసంపూర్తిగా ఉంటుందని పోలీసులకు చేసిన ఫిర్యాదులో న్యాయవాది కరుణ్ సాగర్ పేర్కొన్నారు. అందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ లో ప్రజలందరూ కోరుకున్న ప్రభుత్వం (కూటమి ప్రభుత్వం) వచ్చింది

## అభివృద్ధి అంటే తెలుగుదేశం తెలుగుదేశం అంటేనే అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాలు నంద్యాలలో ఆదివారం జరిగింది. నంద్యాల రెండో వార్డు చింతరుగు దగ్గర జరిగిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పట్టణాలు , గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ చెప్పారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని పట్టణాలలో , గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు . అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు . గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుందన్నారు . ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మెగా డి ఎస్ సి విడుదల చేయడం పింఛన్లను ప్రభుత్వం సమర్థంగా పంపిణీ చేసిందన్నారు. భారీ వర్షాలు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలోని వందల ఇల్లు



జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్థంగా పని చేసిందని వివరించారు . ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి, నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఒకటో వార్డు టిడిపి కౌన్సిలర్ నాగార్జున , రెండో వార్డు టిడిపి ఇన్చార్జ్ జాకీర్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , కొమ్ము హరి తదితరులు పాల్గొన్నారు

# సేంద్రీయ ఎరువులు వాడండి అధిక దిగుబడులు సాధించండి

## రసాయన ఎరువులు వాడటం విషతుల్యం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్.పి డెవలప్మెంట్ ఆఫీసర్ వంశీకృష్ణ



**పల్నాడు జిల్లాప్రజా రిపబ్లిక్ న్యూస్:** సేంద్రియ ఎరువులను వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించాలని ఆగ్రో టెక్ ఎల్.ఎల్. పి డెవలప్మెంట్ ఆఫీసర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని మాదాల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూవినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి

పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ వంశీకృష్ పెర్కొన్నాడు.పల్నాడుజిల్లా సత్తెనపల్లి మం డలంలో ని మాదల గ్రా మాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీా%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ %××%, టర్బో %××, ఖ+ఖీ%6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ



న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (%33%యా%15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీా%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ,మరియు గ్రామ పెద్దలు మరియు రైతులున్నారు

## మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కి 1,00,000 రూపాయల చెక్కును అందజేసిన పరమేశ్వర హోండా చైర్మన్



**నంద్యాల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల పరమేశ్వర హోండా చైర్మన్ రాజశేఖర్ ఆధ్వర్యంలో 1,00,000 (శ్రీశ్రీశ్రీ పరమేశ్వర సర్వీస్ 50,000 , శ్రీశ్రీశ్రీ పరమేశ్వర ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 50,000) రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 1,00,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫరూక్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు



**నంద్యాల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఓపెన్,15 సంవత్సరాలలోపు బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలు, పతకాలు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆంధ్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి ,జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు రాజ చక్రవర్తి, కోశాధికారి శ్రీనిష్, టోర్నమెంట్ ఆర్బిటర్ నిర్వాహకురాలు సుజాత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెడుతుందని,ఈ క్రీడ వలన బాలలలో మానసిక వికాసం కలుగుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు.

చదరంగం క్రీడ విద్యార్థులలో గెలుపు ఓటములను స్వీకరించే మనస్తత్వం, ఓటమి చెందాక తిరిగి గెలవాలనే పట్టుదల పెంచే క్రీడ అన్నారు. నిరంతర సాధన ద్వారా చదరంగంలో మెలకువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు.

రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఓపెన్ మరియు బాలికల జిల్లా చదరంగం జట్టు ఎంపిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారు త్వరలో రాజమండ్రిలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

**జిల్లా జట్టుకు ఎంపికైన విజేతల వివరాలు:**

బాలుర విభాగం లో ఆళ్లగడ్డ కు చెందిన గడ్డం శెట్టి రోహన్ ప్రథమ స్థానంలో నిలువగా, నంద్యాలకు చెందిన శివ కార్తికేయ,సుమంత్,వెంకట ముకుల్ ఆనంద్ తదుపరి మూడు స్థానాలలో బహుమతులు సాధించారు.

బాలికల విభాగంలో నిహారి శ్రీ వైష్ణవి ప్రథమ స్థానం, శాలిని ద్వితీయ స్థానం, హారిక తృతీయ స్థానం, అకల్కా నాలుగవ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు.

# పర్యాటక రంగంపై వక్తృత్వ, క్విజ్ పోటీలు.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్. ::** ఈనెల 27వ తేదీ ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల, పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్, డ్రాయింగ్/పెయింటింగ్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో విద్యార్థులు విరివిగా పాల్గొనాలన్నారు. పర్యాటకం మరియు శాంతి అనే అంశం వక్తృత్వ పోటీ, ప్రముఖ పర్యాటక ప్రదేశాలపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ప్రపంచ, భారత్, ఆంధ్రప్రదేశ్ టూరిజంలపైన క్విజ్ నిర్వహించడంతోపాటు విద్యార్థులు, యువకులకు ఒక నిమిషం నిడివి గల వీడియో, అలాగే జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలు పర్యాటకులకు తెలియజేస్తూ ఆకట్టుకొనే 15 నుంచి 20 సెకండ్ల నిడివితో గల రీల్స్, వీడియోలు రూపొందించి సమర్పించాల్సి ఉంటుందన్నారు. వీటిలో ఉత్తమంగా ఎంపిక కాబడిన వాటికి 27వ తారీకున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు . ఈ నెల 26 వ తేదీ నాటికి టూరిజం వీడియో, రీల్స్ సమర్పించవలసి ఉంటుందని జిల్లా పర్యాటక అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు 7995087089 మరియు 8297098022 లను సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషికి అరుదైన గౌరవం

## థిస్ వరల్డ్ రికార్డ్స్ లో చిరంజీవి పేరు నమోదు

**హైదరాబాద్:సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషితో ఉన్నత శిఖరాలను చేరి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలి చారు.

తాజాగా మెగాస్టార్కు మరో గౌరవం దక్కింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చిరంజీవి పేరు నమోదైంది.

ఈ విషయాన్ని తెలియ జేస్తూ హైదరాబాద్లోని ఓ హోటల్లో ఈరోజు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్ను బాలీవుడ్ స్టార్ హీరో, మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అందుకున్నారు.డాన్స్కి కేరాఫ్అడ్రస్గా నిలిచారు చిరంజీవి . ఆరు పదుల వయసులో కూడా అదే ఎనర్జీ, గ్రేస్తో డ్యాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో 156 మూవీల్లో 537 పాటల్లో 24000 స్టెప్పులు వేసినందుకు గాను మెగాస్టార్ చిరంజీవి గారు గిన్నిస్ బుక్లోకి ఎక్కారు.



చిరంజీవి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో ఎక్కడంలో

మెగా అభిమానుల ఆనందానికి అవధు లు లేకుండా పోయాయి.

## పిల్లల్లో మంచి అలవాట్లను నేర్పడానికి పాఠ్యాంశాల పునశ్చరణ కు ట్యూషన్ సెంటర్ దోహదపడుతుంది..

### గుండె వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య..

**నంద్యాల సెప్టెంబర్22 రిపబ్లిక్ న్యూస్**

నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసంఏర్పాటు చేసిన ట్యూషన్ సెంటర్ వారిలోని మార్పుకు దోహదపడుతుందని గుండె వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ కాంతి చైతన్య అన్నారు.ఆదివారం నంద్యాల లోని రైల్వే గుడ్ షెడ్స్ ఏరియాలో ని ఏ కే గోపాలన్ భవన్ లో అక్కడి

పేద పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ట్యూషన్ సెంటర్ ను ఇండస్ గుండె జబ్బుల ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ కార్డియాలజీస్టు డా. క్రాంతి చైతన్య ముఖ్యతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా ప్రధానమైందని,పేద విద్యార్థుల కోసం నంది విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో లో ఉచిత ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయమని, ఇలాంటివి మరిన్ని శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు చేయూత నివ్వాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.పిల్లల లో జ్ఞానం వస్తుందంటే అది చదువు ద్వారానే సాధ్యమన్నారు. మాజీ కౌన్సిలర్ బి. శంకరయ్య మాట్లాడుతూ... పిల్లల్లో విద్య పట్ల భయాన్ని దూరం చేస్తూ సృజనాత్మకతను వెలికిదీస్తూ వారికి పాఠశాలలో మిస్సయిన అంశాలను ఇక్కడ బోధించడం ఎంతో దోహదపడుతుంది కాబట్టి ఆర్థికంగా వెనుకబడినటువంటి కుటుంబాల నుండి ఉన్నటువంటి విద్యార్థులకు ఈ బోధన కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నాము. కావున తమ పిల్లల చదివే ఆస్తిగా పిల్లల తల్లిదండ్రులు భావించాలి

అందుకోసం పిల్లలను మరింత ఉన్నత చదువులు చదివేందుకు ఇటువంటి సేవా దృక్పథంతో ఏర్పాటు చేస్తున్నటువంటి ట్యూషన్ సెంటర్స్ ని ప్రోత్సహించాలని వాటిని వినియోగించుకోవాలని కిందిస్థాయి నుండే పేదరికం నుండే దేశాధినేతలు అనేకమంది ఎదిగారు దేశానికి సేవలు అందించారు. అనేకమంది ఇంజనీర్లు శాస్త్రవేత్తలు సైతం పేదరికంలో సైతం లెక్కచేయక చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నటువంటి చరిత్ర మనం చూస్తూ ఉన్నాం కాబట్టి మట్టిలో మాణిక్యాలను వెలికిదీసేలా ఈ ట్యూషన్ సెంటర్స్ ను నిర్వహిస్తాము వీటిని ప్రోత్సహించడం ద్వారా మనందరికీ ఉపయోగపడతాది కాబట్టి తల్లిదండ్రులు అందరు కూడా మీ పిల్లలను కచ్చితంగా ట్యూషన్ సెంటర్ కి పంపించి మీ పిల్లల అభివృద్ధిని కాంక్షించాలని మాట్లాడారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నంది విజ్ఞాన కేంద్రం కన్వీనర్ రామరాజు అధ్యక్షత వహించారు.

కార్యక్రమంలో నంది విజ్ఞాన కేంద్రం నాయకులు జి. భాస్కర్, ఏ నాగేంద్ర ప్రసాద్ జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు గోపాల్,యూటీ ఎఫ్ నాయకులు రమణ, చిన్నయ్య ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిజిఆర్ఎస్ ద్వారా ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్.



**నంద్యాల, సెప్టెంబర్ 22, రిపబ్లిక్ న్యూస్. :** నేడు సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి నేడు సోమవారం ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గడివేముల సెప్టెంబర్ 22 (రిపబ్లిక్ న్యూస్):** మండలంలోని ఆర్లగడ్డ గ్రామానికి చెందిన నీలి రామచంద్రుడు (42) సంవత్సరాలు గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు నీలి రామచంద్రుడు జనసేన పార్టీకి చెందిన కార్యకర్త మరియు జనసేన పార్టీ సభ్యత్వం ఉన్నందువల్ల మృతుని కుటుంబానికి గడివేముల మండల బలిజ సంఘం నాయకుడు 45.000 రూపాయలు మరియు గడివేముల మండలం జనసేన పార్టీ నాయకులు 20.000 వేల రూపాయలను మొత్తం 65 వేల రూపాయల నగదును మృతుని కుటుంబానికి బలిజ సంఘం నాయకులు రంగస్వామి, వెంకటేశ్వర్లు, సతీష్, మద్దిలేటి, రమేష్, మల్లీ, రవి, మహేష్ మరియు గడివేముల మండల జనసేన నాయకులు ధరణి, చంద్రమోహన్, మహమ్మద్ రఫీ, నాగేశ్వర్ రెడ్డి, సతీష్, ఫారుక్, ప్రభాకర్, కిరణ్ ఆధ్వర్యంలో నగదును అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆదుకుంటుందని అన్నారు. 65 వేల నగదును మృతుడు కూతురు పేరుమీద బ్యాంకులో డిపాజిట్ చేయాలని మృతుని కుటుంబాన్ని కోరారు.



